**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers


JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 227 | బుధవారం, మార్చి 19, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### జనసముద్రం కథనానికి స్పందన

## మైలారం పాఠశాలలో నేతల రాతలు మారాయి




జనసముద్రం ఎఫెక్ట్

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 18 మార్చి : కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం మండలంలో గల ప్రాథమికోన్నత పాఠశాల "మైలారం" లో ఎట్టకేలకు నేతల రాతలు మారాయి. పాఠశాలలోని గోడలకు గల గవర్నర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, విద్యాశాఖ సంచాలకులు తదితర పేర్లు గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తుల పేర్లు కనబడిన విషయం విధితమే. ఈ విషయమై జనసముద్రం పత్రికలో కథనం రాబడింది. దీంతో అప్రమత్తమైన జిల్లా, మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాండ్ల శ్రీనివాస్ ఎట్టకేలకు గోడలకు ఉన్న రాతలు మార్చి ప్రస్తుత ప్రభుత్వంలోని పాలకుల పేర్లు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రముఖులు, విద్యాశాఖ అధికారుల పేర్లను పాఠశాల గోడలపై రాయించడం జరిగింది. దీంతో మైలారం గ్రామంలోని పేరెంట్స్, విద్యార్థినీ, విద్యార్థులు మార్పులు చేర్పులను గ్రహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటుగా సిబ్బంది అమర్ నాథ్, మహేష్, ప్రణీత, రాం.రాజయ్య, సునీత, రజిత, శ్రీవాణి తదితరుల తమ తమ సహాయ సహకారాలు అందించారని తెలిపారు.



## తానా సభలకు రావాలంటూ సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**జులై 3 నుంచి తానా సభలు**

**నేడు సీఎం చంద్రబాబును కలిసిన తానా ప్రతినిధులు**

**చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేత**

తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ప్రతినిధులు నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తానా సమావేశాలకు రావాలంటూ ఆయనను ఆహ్వానించారు. ఈ ఏడాది తానా సభలు జులై 3 నుంచి 5వ తేదీ వరకు అమెరికాలోని డెట్రాయిట్ లో నిర్వహించనున్నారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో తానా చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, తానా కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్రా, తానా మాజీ అధ్యక్షుడు జయరామం కోమటి తదితరులు ఉన్నారు. వారు చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

**ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలకగా... పవన్ కు జనసేన ఎంపీలు స్వాగతం పలికారు. కాగా, సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లతో సమావేశం కానున్నారు. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ కానున్నారు. ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాలంటూ ప్రధాని మోదీని రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయా పథకాల కింద ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధుల జాబితాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు అందజేయనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇంట శుభకార్యానికి కూడా

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ బడ్జెట్.. 3.05 లక్షల కోట్లు!



**నేడు 2025-26 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్: దేశవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, సొంత పన్నుల రాబడులు, రుణ సేకరణకు గల అవకాశాలు, కేంద్రం నుంచి అందే సాయం ప్రాతిపదికన వాస్తవిక కోణంలో వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26) గాను రూ.3.05 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించనున్నట్టు తెలిసింది. 2024-25లో ప్రతిపాదించిన రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్‌కు ఇది సుమారు 5 శాతం అదనం. బుధవారం ఉదయం 9:30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో భేటీ కానున్న రాష్ట్ర మంత్రివర్గం బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించనుంది. అనంతరం 11:14 గంటలకు అసెంబ్లీలో

(మిగతా 2వ పేజీలో)



## సీఎస్‌గా రామకృష్ణారావు !

**ప్రయత్నాల్లో శశాంక్‌గోయల్, జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్ కూడా..**

## ఆధార్‌తో ఓటర్‌కార్డు లింక్!

**కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన కేంద్ర హెూంశాఖ, సమాచారశాఖలతో ఎన్నికల కమిషన్ భేటీ రాజ్యాంగంలోని 326 అధికరణ, ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని నిబంధనల మేరకు నిర్ణయం త్వరలో సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు**




## సమాధానాలు చెప్పలేక సర్కారు పారిపోతోంది

**కీలకమైన ప్రశ్నలున్నా 'క్వశ్చన్ అవర్' రద్దు: హరీశ్‌రావు**



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల్లో 'క్వశ్చన్ అవర్'లో సభ్యులు వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రభుత్వం పారిపోతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కీలకమైన అంశాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక 'క్వశ్చన్ అవర్'ను రద్దు చేసిందన్నారు. సభ్యులకు తెలియకుండా ప్రశ్నల్లోనూ మార్పులు జరుగుతున్నా యని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ లాబీల్లో హరీశ్‌రావు మంగళవారం మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టడంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ), జల మండలి (హెచ్ఎండబ్ల్యూఎస్) నుంచి అప్పులు తెచ్చిన విషయంపై ప్రశ్నలు ఉండటంతో ప్రభుత్వానికి

(మిగతా 2వ పేజీలో)



## భూమిపైకి క్షేమంగా సునీత..

మాడ్యూల్ నుంచి సునీతను బయటకు తీసుకొస్తున్న దృశ్యం..
అమెరికా ఫ్లోరిడా తీరంలో
సముద్ర జలాల్లో దిగిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్

**సుమారు 9 నెలల నిరీక్షణ.. కోట్లాది మంది ప్రార్థనలు.. నాసా శాస్త్రవేత్తల అవిరళ కృషి.. ఎలాన్ మస్క్ 'స్పేస్ ఎక్స్' తోడ్పాటు.. ఎట్టకేలకు భారత సంతతికి చెందిన నాసా ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్, విల్మోర్, మరో ఇద్దరు వ్యోమగాములు భువికి తిరిగొచ్చారు.**

# తెలంగాణ బడ్జెట్.. 3.05 లక్షల కోట్లు!



ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెడతారని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి.

**గ్యారంటీలకు తోడుగా!**

తాజా బడ్జెట్‌లో ఎప్పటిలాగే వ్యవసాయం, వైద్యం, సాగునీరు, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల పద్దులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఆరు గ్యారంటీల అమలుతోపాటు అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ ప్రతిపాదనలు ఉంటాయని పేర్కొంటున్నాయి. ఆరు గ్యారంటీల్లో ఒకటైన సామాజిక పింఛన్ల పెంపు ద్వారా ఏటా రూ.3,500 కోట్ల మేర అదనపు భారం పడుతుందని, ఈ మేరకు పింఛన్ల బడ్జెట్ పెంచుతారని సమాచారం. ఇక సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.5వేల కోట్లు, రాజీవ్ యువ వికాసం కోసం రూ.6వేల కోట్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకానికి రూ.5వేల కోట్ల వరకు కొత్తగా ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల కొనసాగింపునకు అవసరమైన మేర నిధులు కేటాయించనున్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద జనాభా ప్రాతిపదికన మొత్తం బడ్జెట్‌లో 18శాతం మేర ప్రతిపాదిస్తారని సమాచారం. రైతు భరోసాకు రూ.18వేల కోట్లు, పంటల బీమా ప్రీమియం కోసం రూ. 5 వేల కోట్లను ప్రతిపాదించే అవకాశం ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ, మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ పథకాలకు సంబంధించి రాష్ట్రం భరించాల్సిన మొత్తాన్ని కూడా బడ్జెట్లో చూపించనున్నారు. గతంలో చేసిన అప్పులు తీర్చేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 36వేల కోట్ల వరకు ప్రతిపాదించగా.. ఈసారి దీన్ని రూ.65 వేల కోట్లవరకు ప్రతిపాదించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**రుణాలు, కేంద్ర నిధులపై ఆశలు!**

బడ్జెట్ రాబడుల్లో భాగంగా రుణ సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేయనుంది. రూ.17 లక్షల కోట్ల వరకు జీఎస్‌డీపీ నమోదవుతుందనే అంచనాలు, తీరుతున్న గత అప్పుల ప్రాతిపదికన రూ.65 వేల కోట్ల వరకు కొత్తగా రుణాలు ప్రతిపాదించే అవకాశముంది. కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.29వేల కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.20వేల కోట్ల వరకు వస్తాయని ప్రభుత్వం చూపెట్టనుంది. సొంత పన్ను రాబడుల పద్దును రూ.1.50లక్షల కోట్లకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1.38లక్షల కోట్ల వరకు పన్ను రాబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకోగా.. జనవరి నాటికి రూ.1.12 లక్షల కోట్ల వరకు వచ్చాయి. చివరి రెండు నెలల్లో మరో రూ.25 వేల కోట్ల వరకు సమకూరే చాన్స్ ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ పన్ను రాబడులు పెరుగుతాయనే అంచనాలతో.. ఈ పద్దును రూ.1.50 లక్షల కోట్లుగా చూపెట్టవచ్చని అంచనా. పన్ను రాబడులకు సంబంధించి.. స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ శాఖలకు ఈసారి భారీ టార్గెట్ ఇచ్చే అవకాశాలున్నాయనే చర్చ ఆర్థిక శాఖ వర్గాల్లో జరుగుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం మరో రూ.5 వేల కోట్లు అదనంగా వస్తుందని.. భూముల విలువల సవరణ వంటి కార్యక్రమాల ద్వారా రిజిస్ట్రేషన్ల శాఖ పద్దు రూ.20 వేల కోట్లు దాటవచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. భూముల అమ్మకాల ద్వారా పన్నేతర ఆదాయాన్ని కూడా భారీగా చూపెట్టవచ్చని సమాచారం.

**రూ.లక్ష కోట్ల నుంచి మూడు లక్షల కోట్ల దాకా..!**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఇప్పటివరకు 12 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో 2014-15 సంవత్సరానికి గాను 10 నెలల కాలానికి బడ్జెట్ పెట్టగా.. 2024-25లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌తో పాటు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2014-15లో నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ రాష్ట్ర తొలి బడ్జెట్‌ను రూ.లక్ష కోట్లతో ప్రవేశపెట్టారు. తర్వాతి నాలుగేళ్లలో బడ్జెట్ పరిమాణం రూ.1.75 లక్షల కోట్ల వరకు చేరింది. 2019-20లో కరోనా ప్రభావంతో బడ్జెట్‌ను తగ్గించి రూ.1.46లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. తర్వాతి రెండేళ్లలోనే ఏకంగా రూ.85 వేల కోట్ల మేర బడ్జెట్ పెరిగి రూ.2.30లక్షల కోట్లకు చేరింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.2.90లక్షల కోట్లుగా ఉన్న బడ్జెట్ 2024%-%25లో రూ.2.91లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ (2024%-%25) బడ్జెట్‌లో అంచనా వ్యయాన్ని రూ. 2.75 లక్షల కోట్లుగానే ప్రతిపాదించడం గమనార్హం.

# సీఎస్‌గా రామకృష్ణారావు!



## ప్రయత్నాల్లో శశాంక్‌గోయల్, జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్ కూడా..

హైదరాబాద్: తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును ప్రభుత్వం ఖరారు చేసినట్టు సమాచారం. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ చివరలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో రామకృష్ణారావు సీఎస్‌గా బాధ్యతలు చేపడతారని ప్రభుత్వ వర్గాల కథనం. ఇంకా నెలరోజులకు పైగా సమయమున్న నేపథ్యంలో మరో ముగ్గురు ప్రత్యేక ప్రధానకార్యదర్శులు కూడా సీఎస్ పోస్టు కోసం ప్రయత్నాలు కొనసాగిస్తుండడం గమనార్హం. రామకృష్ణారావు కాకుండా సీఎస్ కోసం పోటీ పడుతున్న వారిలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం డైరెక్టర్ జనరల్ శశాంక్‌గోయల్(1990బ్యాచ్), 1992 బ్యాచ్ ఐఏఎస్‌లలో పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉన్నారు. వీరి బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖల కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర సర్వీసులోకి రావడానికి అయిష్టత వ్యక్తం చేసినట్టు సమాచారం. ప్రకృతి విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్వింద్‌కుమార్ కూడా రామకృష్ణారావు బ్యాచ్‌కు చెందినవారే. అయితే ఆయన ఫార్ములా ఈ -రేసు కేసుల్లో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. అదీకాక ఓఆర్ఆర్ టోల్ వసూళ్లను ప్రైవేట్ సంస్థకు అప్పగించిన అంశంలో ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు ఆరోపణలు చేస్తే.. ఆ సమయంలో రేవంత రెడ్డిపై వ్యక్తిగతంగా పరువునష్టం దావా వేశారు. రేవంత్‌రెడ్డి సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత అర్వింద్‌కుమార్‌ను పురపాలక శాఖ నుంచి అప్రాధాన్యమైన ప్రకృత్తి విపత్తుల నిర్వ హణ శాఖకు బదిలీ చేశారు. శాంతికుమారి ఉద్యోగ విరమణ తర్వాత ఒకవేళ రామ కృష్ణారావు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించినా, నాలుగు నెలలపాటు మాత్రమే ఆ పదవిలో కొన సాగుతారు. ఒకవేళ ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగింపు ఇచ్చే పక్షంలో నవంబర్ చివరి వరకు సీఎస్‌గా కొనసాగే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతికుమారిని తప్పించి.. రామకృష్ణారావుకు సీఎస్ బాధ్యతలు అప్పగిస్తారని భావించినా, సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి మార్పు చేయకుండానే ఆమెను కొనసాగిస్తూ వచ్చారు. వచ్చే ఏప్రిల్‌లో ఆమె పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు(1991 బ్యాచ్)ను నియమించాలని నిర్ణయించినట్టు తెలిసింది. వాస్తవానికి రామకృష్ణారావు కంటే ఒక సంవత్సరం సీనియర్ 1990 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శశాంక్‌గోయల్ వచ్చే సంవత్సురం సెప్టెంబర్‌లో ఉద్యోగ విరమణ చేస్తారు. కాగా జయేశ్‌రంజన్ ఉత్తరాదికి చెందిన ఓ ప్రముఖునితో సీఎస్ పదవి కోసం యత్నిస్తున్నట్టు తెలియడంతో... ఓ ఉన్నతాధికారి ఇటీవల జయేశ్‌రంజన్‌కు వ్యతిరేకంగా విజిలెన్స్ నివేదికను బయట పెట్టినట్లు సచివాలయంలో ప్రచారం జరుగుతోంది. శశాంక్‌గోయల్ 2026 సెప్టెం బర్‌లో, అర్వింద్‌కుమార్ 2026 అక్టోబర్‌లో, జయేశ్‌రంజన్ 2027 సెప్టెంబర్‌లో, వికాస్‌రాజ్ 2028 మార్చిలో, అదే సంజయ్ జాజు 2029 ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ చేస్తారు.

## తానా సభలకు రావాలంటూ సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

హాజరుకానున్నారు. ముఖ్యంగా, బిల్ గేట్స్ తో చంద్రబాబు సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

## ఆధార్‌తో ఓటర్‌కార్డు లింక్!

**కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన కేంద్ర హోంశాఖ, సమాచారశాఖలతో ఎన్నికల కమిషన్ భేటీ రాజ్యాంగంలోని 326 అధికరణ, ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని నిబంధనల మేరకు నిర్ణయం త్వరలో సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు**

న్యూఢిల్లీ : విశిష్ట గుర్తింపు సంఖ్య గల కార్డు ఆధార్‌తో వోటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల కమిషన్ (ఇసి) మొగ్గు చూపింది. ప్రస్తుత చట్టం, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్‌తో వోటర్ కార్డును అనుసంధానిస్తామని ఇసి మంగళవారం ప్రకటించింది. ఈ ప్రక్రియ నిమిత్తం యుఐడిఎఐ, దాని ని పుణులతో సాంకేతికపరమైన సంప్రదింపులను 'త్వరలో ప్రారంభించగలం' అని ఇసి తెలియజేసింది. వోటర్ కార్డు, ఆధార్ అనుసంధానం విషయమై ఇసి మంగళవారం కేంద్ర హోమ్ కార్యదర్శి, (న్యాయ మంత్రిత్వశాఖలోని) శాసన వ్యవహారాల కార్యదరి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కార్యదర్శి, యుఐడిఎ ఐ సిఇఒలతో సమావేశం నిర్వహించింది. వోటింగ్ హక్కులు భారత పౌరునికి మాత్రమే మంజూరు చే స్తుండగా, రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకా రం ఆధార్ ఒక వ్యక్తి గుర్తింపును నిర్ధారిస్తుందని ఇసి ఒక ప్రకటనలో తెలియజేసింది. 'అందువల్ల రాజ్యాంగం 326 అధికరణం, 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనల ప్రకారం, (2023 నాటి) సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఆధార్‌తో వోటర్ ఫోటో గుర్తింపు కార్డు (ఎపిక్)ను అనుసంధానించాలని నిర్ణయించడమైంది' అని ఇసి వివరించింది. తదనుగుణంగా యుఐడిఎఐ, ఇసి సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతికపరమైన సంప్రదింపులు 'త్వరలో ప్రారంభం కానున్నాయి' అని ఇసి తెలియజేసింది. ఆధార్ డేటాబేస్‌తో వోటర్ల జాబితాల ఐచ్ఛిక అనుసంధానాన్ని చట్టం అనుమతిస్తున్నది. కాగా, ఆధార్ వోటర్ కార్డు అనుసంధానం ప్రక్రియకు ఎటువంటి లక్ష్యాన్ని లేదా కాలపరిమితులను నిర్దేశించలేదరి ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. తమ ఆధార్ వివరాలను వోటర్ల జాబితాతో అనుసంధానం చేయనివారి పేర్లను వోటర్ల జాబితాల్లో నుంచి తొలగించడం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎన్నికల శాసనాలు (సవరణ) చట్టం 2021 ద్వారార సవరించిన ప్రకారం 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 23 కింద ఐచ్ఛికంగా గుర్తింపును నిర్ధారించేందుకు ఆధార్ కార్డు చూపాలని ప్రస్తుత లేదా రాబోయే వోటర్‌ను వోటర్ల నమోదు అధికారులు కోరడానికి వీలు కల్పిస్తోంది.

## సమాధానాలు చెప్పలేక సర్కారు పారిపోతోంది

ఇబ్బంది అవుతుందనే ప్రశ్నోత్తరాలను రద్దు చేశారన్నారు. మొత్తం రూ.50 వేల కోట్లు అప్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని చెప్పారు. యాసంగి పంటలు ఎండిపోవడంపై కేటీఆర్‌కు సంబంధించిన ప్రశ్న కూడా ప్రశ్నావళిలో ఉందని, ఈ అంశంపై స్పీకర్‌కు సోమవారం తాను ఫోన్ చేసి క్వశ్చన్ అవర్ రద్దుపై ప్రశ్నించానని తెలిపారు.

**ఆంధ్రా జలదోపిడీతో ఎండుతున్న పంటలు**

ఆంధ్రా జలదోపిడీ కారణంగా మహబూబ్‌నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. వానాకాలం వ్యవసాయ సీజన్‌లో రైతులకు రైతు భరోసా ఇచ్చారా లేదా అనే ప్రశ్న వేస్తే ఏకంగా ప్రశ్నోత్తరాలే రద్దయ్యాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారని చెప్పారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో 42,363 మంది రైతులకుగాను 22,949 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని హరీశ్ చెప్పారు.

# అలాంటి వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

**కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలనుకునే వారితో జాగ్రత్త కులగణన సర్వేను తప్పుబడితే మీకు మీరు అన్యాయం చేసుకున్నట్లే 22న ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్‌కు రాహుల్‌ను తీసుకొచ్చే యత్నం చేస్తా హైదరాబాద్ నుంచి హస్తినకు ప్రత్యేక రైలు ఏర్పాటు సూర్యాపేట లేదా హైదరాబాద్‌లో రాహుల్‌కు అభినందన సభ త్వరలో తేదీ, వేదికపై స్పష్టత బిసిసంఘాల నేతలతో సిఎం రేవంత్**



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎ ప్పుడూ బిసిలకు అండగా ఉంటుందని, పిసిసి అ ధ్యక్షుడిగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బిసి లే ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కులగణన సర్వే అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, ఈ కులగణన పునాదిదని, ముందు దానిని అమలు చేసుకొని తరువాత అవసరాన్ని బ ట్టి సవరణలు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంఘా లు మంగళవారం ధన్యవాదాలు తెలిపాయి. బిసి రిజర్వేషన్ బిల్లులకు సోమవారం శాసనసభ ఆ మోదం తెలిపిన నేపథ్యంలో మంగళవారం అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, ప్రకాశ్‌గౌడ్, ఆది శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేష్, రిటైర్డ్ ఐఎఎస్ కమిషనర్ చిరంజీవులు, గౌడ సంఘం నాయకులు, బాలరాజు గౌడ్ తదితరులు సిఎం ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వారితో మాట్లాడుతూ గత ప్ర భుత్వం మాదిరిగా కులగణన సర్వే రిపోర్టును తాము లాకర్‌లో దాచుకోలేదని అన్నారు. తాము చాలా పకడ్బందీగా కులగణన సర్వే చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కొంతమంది దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన నిర్వహించి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానిని అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ నెల 22న ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్ కు రాహుల్ గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సిఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, ఆ బాధ్యతను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చూస్తారని ఆయన పేర్కొ న్నారు. ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్‌లో రిజర్వేషన్లు పెంపు, జనగణనలో కులగణన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని ఆయన సూచించారు. మనం ఒత్తిడి చేయకుంటే బిజెపి కులగణన చేపట్టబోదని ఆయన పేర్కొన్నారు. బిసి కుల గణను కార్యాచరణలో పెట్టేలా చేసిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. అది సూర్యాపేటలోనా లేక పరేడ్ గ్రౌండ్‌లోనా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని బిసి సంఘాల నేతలతో ఆయన చెప్పారు.

**డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాంశా**

ఈ బిల్లులో, సర్వేలో తాము కూడా భాగస్వాములు కావడం తమకు గర్వకారణమని, దీనిని బిసి సోదరులు అర్థం చేసుకోవాలని సిఎం రేవంత్ తెలిపారు. దీనిని తప్పుపడితే నష్టపోయేది బిసి సోదరులేనని, కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశామని సిఎం రేవంత్ అన్నారు. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నామని ఆయన తెలిపారు. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదని, జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుందని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ కూడా బిసిల లెక్క 52 శాతం అని తేల్చింది, కానీ, మేం కులసర్వే ద్వారా బిసిల లెక్క 56.36 శాతంగా తేల్చామని, లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలను వాయిదా వేశామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఈ అభినందనలు రాహుల్‌గాంధీకి అందించాలి**

ఈ అభినందనలు నాకు కాదు, ఈ అభినందనలు అందించాల్సింది రాహుల్‌గాంధీకి అని బిసి సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించామని ఆయన తెలిపారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని, ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలని సిఎం రేవంత్ అన్నారు. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందన్నారు. అందుకే రాష్ట్రంలో బిసి కుల సర్వే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ అన్నారు. ఇక, కేంద్రం 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కూడా చేయ లేదని, కేంద్రం తేల్చే పనిని మనం చేశామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఎవరి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని, బిసిల సహకారంతో ప్రభుత్వం వచ్చిందని, మీ సహకారంతో తాము ఏడాదిలోనే ఈ సర్వే నిర్వహించి, బిల్లును శాసనసభ ముందుకు తీసుకొచ్చి దానిని ఆమోదించుకున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగాశా**

అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే ఫిబ్రవరి 4వ తేదీని సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని సిఎం రేవంత్ తెలిపారు. అందులో భాగంగానే సబ్ కమిటీకి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వేశామన్నారు. ఆయన ఎలా న్యాయం చేస్తారని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, ఉత్తమ్ కుమార్ సీనియర్ నేత అని, అధికారులకు చెప్పి చేయించే వ్యక్తి అని, అధికారులు ఎలా ఉంటారో తెలుసు కదా ఎటు అంటే అటు బెండ్ చేస్తారని, అందుకే చట్టం తెలిసిన వ్యక్తి ఉత్తమ్ కాబట్టే ఆయన్ను కమిటీ ఛైర్మన్‌గా వేశామని ఆయన తెలిపారు. డెడికేషన్ కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, ఇది పెద్ద సమస్య కాదని సిఎం అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తరువాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కులసర్వే పూర్తి చేశామన్నారు. మొదటి విడతలో కులసర్వేలో పాల్గొనని వారికోసం రెండో విడతలో అవకాశం కల్పించామన్నారు. పూర్తి పారదర్శకంగా కులసర్వేను పూర్తి చేశామని, ఏ పరీక్షలో నైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నదే మన ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. ఈ కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని సిఎం రేవంత్ తెలిపారు.

**సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కొందరు కలుస్తున్నారు..?**

గొర్రె కసాయిని నమ్మినట్లు బిసి సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్దతు అడుగుతున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్త చేశారు. సర్వే చేసింది తామని, జనాభా లెక్కలు తేల్చింది తామని, కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారని (పరోక్షంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న)ను ఉద్దేశించి సిఎం అన్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా అని సిఎం రేవంత్‌రెడ్డి బిసి నాయకులను ప్రశ్నించారు. కులం ముసు గులో రాజకీయంగా ఎదగాలనుకునే వారి ట్రాప్‌లో పడొద్దని, ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరేనని సిఎం బిసి సంఘాల నాయకులకు సిఎం రేవంత్ సూచించారు. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్న వారవుతారన్నారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించాలని, తాను మీకు మద్దతుగా నిలబడతానని సిఎం పేర్కొన్నారు.

## ఈనెల 19నుండి 28 వరకు

## జరగనున్న ఆధార్ క్యాంపులు : ఎంపీడీవో ప్రసాద్



జనసముద్రంన్యూస్, మార్చి 18, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లో ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు ఆయా గ్రామాల సచివాలయం లలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు. గ్రామాల వారీగా వివరాలు వెల్లడిస్తూ... (1). 19-3-2025 న వెల్దుర్తి, శిరిగిరిపాడు-1లో, (2). 20-3-25 నా ఉప్పలపాడు, శిరిగిరిపాడు-1లో, (3). 21-3.2025 న పట్లవీడు, గంగలకుంట లలో, (4). 22-3-2025 న పట్లవీడు, గంగలకుంట లలో, (5). 25-3-2025 న శ్రీరాంపురంతండా, గొట్టిపాళ్ళ గ్రామాల్లో, (6). 26-3-2025న రచ్చుమల్లపాడు, మిట్టమీదపల్లె గ్రామాల్లో,(7). 27-3-2025న బోదిలవీడు, కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామాలలో,(8). 28-3-2025న గుండ్లపాడు, కండ్లకుంట గ్రామాల్లోని గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ కోరారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరూ దండోరా మరియు మైకుల ద్వారా ప్రజలకు తెలియపరచగలరని అన్నారు.

## రెక్కాడితే గాని డొక్కాలు నిండని కుటుంబం.

## జువ్వాది లక్ష్మయ్య గుండె పోటు తో వ్యక్తి మృతి.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 18 జన సముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం లోని బొంతవారి పల్లి దళిత వాడకు చెందిన జవ్వాది లక్ష్మయ్య అనేకూలి మంగళ వారం ఉదయం గుండె పోటు తో అకస్మాత్తు గా మృతి చెందారు. వివరాలలోకి వెళితే మృతుడు ప్రతి రోజు కూలీ పనులు చేసుకొని కుటుంబ జీవనం గడిపే వారు. మంగళ వారం ఉదయం తెల్లవారు జామున కూలీ పని కి వెళ్లేందుకు సిద్ధపడు తుండ గా గుండె పోటు వచ్చిందని, వెంటనే చికిత్స కోసం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందిన ట్లు మృతుని భార్య జ్యోతి కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్యం రెక్కలాడితే గాని డొక్కలు నిండని కుటుంబం ఆయన మృతితో జీవనాధారం కోల్పోయి వీధిన పడే పరిస్థితి వచ్చింది...



## సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి

### జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 18:

సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి ప్రతి సివిల్ సప్లైస్ డిప్యూటీ ఎమ్మార్వోలు కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్య బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఎం డి యు వాహనాలను మరియు గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడి నుండి లోపాలు తలెత్తునుచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు ఎక్కువ మొత్తంలో వసూలు సిలిండర్ కు చేసిన మరియు కన్స్యూమర్లతో దురుసుగా ప్రవర్తించిన సోకజ్ నోటీసులు జారీ చేయబడినని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీటీలు రమేష్, సింధు,గ్యాస్ ఏజెంట్ ప్రతినిధులు పుట్టపర్తి ప్రశాంతి గ్యాస్ ఏజెంట్స్,గోరంట్ల,కదిరి, తనకల్లు,ఒడిసి,వివిధ మండలాలకు సంబంధించిన, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వ్యవసాయ యాంత్రీకరణ కు 7.77 లక్షల నిధులు. ఏవో నిర్మలాదేవి.

### మాట్లాడుతున్న ఏవో నిర్మలాదేవి.

జన సముద్రం న్యూస్ మార్చ్ 18 పుల్లల చెరువు.

వ్యవసాయ యాంత్రీకరణ కింద మండలానికి 7.77 లక్షల నిధులు విడుదలయ్యాయని మండల వ్యవసాయాధికారిని శ్రీమతి పి.నిర్మలాదేవి తెలిపారు.మండలకేంద్రమైన పుల్లల చెరువు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన గ్రామసభకు సర్పంచ్ బడిపాటి.ఓబులేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,బ్యాటరీ స్ప్రేయర్ కొరకు 10,000,తైవాన్ స్ప్రేయర్ల కొరకు 1,36,000,ట్రాక్టర్ యంత్రాల కొరకు 4,43,200,రోటావేటర్ కొరకు 46 వేల నిధులు విడుదలయ్యాయని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె.కాశయ్య మాట్లాడుతూ,ప్రతి రైతు ముఫై రకాల దాన్యాలు,పప్పు దినుసులు,నూనె గింజలలో వివిధ రకాలు కలిపి పంట కోత తర్వాత చల్లినట్లైతే తొలకరి పడగానే అవి మొలకెత్తి పుష్పించగానే నేలలో దున్ని పంటకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని ఆమె అన్నారు.గ్రామ సర్పంచ్ ఓబులేష్ మాట్లాడుతూ,అందరు రైతు లు రసాయనాలను తగ్గించి ప్రకృతి సహజ వాతావరణం లో పంటలు పండించి అధిక దిగుబడులు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిఎ ఎం బ్రహ్మయ్య,కేఆర్పీ పేరయ్య, యోగిలక్ష్మి ,రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి సహజ సిద్ధమైన ఇసుకను ఉచితంగా వినియోగదారులకి అందుబాటులో ఉంచుతాం

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

### జిల్లా సరిహద్దు ప్రాంతాలలో పటిష్టమైన నిఘ ఏర్పాటు చేయుచున్నాము

### జిల్లా ఎస్పీ వి రత్న



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 18:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో ఉచిత ఇసుక అమలపై డి ఎల్ ఎస్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగదారులచే ఇసుకను తీసుకొన వచ్చును.వివిధ దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు అదే రోజు రిజాండర్ సమర్పించాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు ఇసుక డంపింగ్ యార్డులు క్షేత్రస్థాయిలో సందర్శిం చాలని ఆర్డిఓ లను ఆదేశించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్డీవోల పర్యవేక్షణలో ఇసుకపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు నివేదికలు,జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ఇసుక డంపింగ్ యార్డ్ నందు కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.కెమెరాలను పర్యవేక్షించడానికి ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిని నియమించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్,బ్యానర్,జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసే ఏ వాహనంనైనా బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా,నిల్వ,బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్హెచ్ఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100,102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు,రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని,ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం ఆర్డీవో మహేష్,జల వనరుల శాఖ అధికారి , పర్యావరణ అధికారి, మైనింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆ పాఠశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్

## ఉదోగ్యులను క్రమబద్ధీకరణ చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా?

### పార్ట్ టైం ఉద్యోగులకు మినీమం టైం స్కేల్ ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

### ఎస్సీ సంక్షేమ పాఠశాలల్లో పని చేసే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచే అవకాశం ఉందా?

### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 18:-ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ గా పనిచేసే హిందీ,ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని మిగతా వారికి ప్రమోషన్లు లభించి జూనియర్ లెక్చరర్లుగా,ప్రిన్సిపల్ గా మిగతా చోట్ల పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని అమరావతిలో మంగళవారం 13వ రోజు జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.ఈ సాంఘిక సంక్షేమ పాఠశాలలో పనిచేసే వారికి పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళు మాత్రమే ఉందని వీరికి ఏమైనా 62 ఏళ్ల వరకు ప్రభుత్వం పొడిగించే అవకాశం ఏమైనా ఉందా ?అని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఈ స్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఏమైనా ఇచ్చే అవకాశం ఉందా అని మంత్రిని అడిగారు.గత ప్రభుత్వంలో జీవో 310, 311 ,312 ద్వారా వేతనాలు ఇస్తుండడం వల్ల ఇవి సక్రమంగా సకాలంలో వారికి జీతాలు అందడం లేదని చెప్పారు.వీటికి 010 పద్దు ద్వారా వేతనాలు ఇస్తే సకాలంలో వేతనాలు ఇస్తే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు.అదే విధంగా ఈ చిత్రంలో పాఠశాలలో సుమారు 779 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై టీచర్లు పనిచేస్తున్నారని వీరంతా 2008 తర్వాత ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా వీటిని భర్తీ చేశారు.అయితే వీరికి బీఈడీ తోపాటు అన్ని అర్హతలు ఉన్న వారినే ప్రభుత్వ నోటిఫికేషన్ తో నియామక రిజర్వేషన్ ప్రకారం ఈ పోస్టులు భర్తీ జరిగాయని,యాక్ట్ 30 -2023 ప్రకారం వీరిని క్రమబద్ధీకరించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం ద్వారా సంబంధిత రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా ఈ పాఠశాలల్లో సుమారు 200 మంది పార్ట్ టైం టీచర్స్ పనిచేస్తున్నారని మీరు అన్ని అర్హతలు కలిగిన వారినే ఈ పోస్టుల్లో నియమించారని వీరికి మినిమం టైం స్కేల్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు.మిగతా రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని విధులను నిర్వర్తిస్తూ సమాన విధుల భారాన్ని మోస్తున్నారని,వీరికి ప్రభుత్వం ద్వారా మినిమం టైం స్కేల్ అమలు చేసే అవకాశం ఏమైనా ఉందా అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని కోరారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇస్తూ,ఈ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కు 010 పద్దు ద్వారా వేతనాలు ఇచ్చే అంశాన్ని ఆర్థిక శాఖ ఆమోదానికి పంపితే అక్కడ తిరస్కరణకు గురైందన్నారు.ఈ అంశంపై మరోసారి ప్రభుత్వం పరిశీలన చేస్తామన్నారు.కాంట్రాక్టు టీచర్ పోస్టులను క్రమబద్దీకరణ విషయంలో ప్రభుత్వ పాలసీ మేరకు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి వెల్లడించారు.అయితే మరి కొన్ని పోస్టులను ఈ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా సంబంధిత పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇచ్చారు.



## తన్నీరు వెన్నెల ప్రతిభకు రూ 5500 లు నగదు బహుమతి

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 18. స్వాతంత్ర సమరయోధుడువడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ సందర్భంగా, స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో జరిగినటువంటి కార్యక్రమంలో తన్నీరు వెన్నెల శాస్త్రీయ నృత్యం చేసి పలువురు మన్ననలు తో పాటుగా, రూ 5500 నగదు బహుమతిని గెలుపొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసరావుపేటఎంపి శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు,మాచర్ల ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ,ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర టిడిపి నాయకులు, బిజెపి నేతలు ,కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు విచ్చేశారు.ఈ చిన్నారి చదువులోనూ ,పాటల్లోనూ ,నృత్యం లోను, సంగీతములోనూ, డ్రాయింగ్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ ప్లేయింగ్ లోనూ, ఇలా అన్నింట మేటిగా తన ప్రతిభను కనపరుస్తూ అనేక అవార్డులు రివార్డులు సాధించిన పట్ల పలువురు నేతలు అభినందించారు. తల్లి డాక్టర్ సాంబేలు శాంతి బాయి శిక్షణలో తాను అన్ని నేర్చుకొంటున్నట్లు, తాను మరింతగా సమాజం లో ముందుకు సాగాలని చిన్నారి ఆశాభావం వ్యక్తం చేశారు. తండ్రి తన్నీరు నరసింహారావు , సోదరి తన్నీరు దీపిక,భవ్య, వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ సభ్యులు, హ్యూమన్ రైట్స్ సభ్యులు చిన్నారిని ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అంద చేశారు





## శివలింగాపురంలో రేషన్

## సరుకులు పంపిణీ చేసిన పట్లవీడు ఐటిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్, మార్చి 18..పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్లవీడు పంచాయతీలో గల శివలింగాపురం గ్రామంలో రేషన్ సరుకులను టిడిపి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివలింగాపురం గ్రామస్తులు, పట్లవీడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాచర్లలో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత

## తనిఖీలు చేసిన మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు.

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 18. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్చాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, మాచర్ల పురపాలక సంఘం కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో, మంగళవారం మాచర్ల పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై రింగ్ రోడ్ సెంటర్ నుంచి, బస్ బస్టాండు సెంటర్ వరకు తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన తనిఖీలలో భాగంగా, 45 కేజీలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ సీడ్ చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ పర్యావరణాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ కాలుష్యాన్ని అరికట్టే దిశగా ప్లాస్టిక్ నిషేధం పై తనిఖీలు జరుగుతాయని కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## మాచర్ల పట్టణంలో మత్తు పదార్థాల

## పై అవగాహన సదస్సు : సీఐ ప్రభాకర్ రావు

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 18.

మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు మాచర్ల పట్టణంలోని వినాయకుని గుట్ట,ఇందిరమ్మ కాలనీలో యువత తల్లిదండ్రులకు, మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మాచర్ల పట్టణ సీఐ ప్రభాకర్ రావు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల పై పిల్లలు దూరంగా వుండేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పిల్లల నడివికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు . డ్రగ్స్ పిల్లల జీవితాన్ని నాశనం చేస్తుందని సమయానికి పిల్లలు ఇంటికి వచ్చేలా చూసుకోవాలని, మాచర్ల పట్టణ సిఐ ప్రభాకర్ రావు తెలిపారు.

## మాచర్ల పురపాలక సంఘం నందు ఆధార్ ప్రత్యేక క్యాంపులు: కమిషనర్ డి. వేణుబాబు.




జనసముద్రం న్యూస్ మాచర్ల మార్చి 18.

మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ఈ నెల 19, నుండి 22-03-2025 వరకు సెరీన్ కాలనీ , వడ్డెరబస్తి , బ్యాంక్ కాలనీ (అంగన్వాడీ సెంటర్) సచివాలయముల నందు, ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడునని తెలిపారు. కావున ప్రజలందరూ కూడా ఆధార్ సంబంధిత సేవలను ఉపయోగించు కొనవలసినదిగా మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు తెలియజేశారు.

## వివాహ పరిచయ వేదిక జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం



ముక్కా వారి పల్లి జన సముద్రం: న్యూస్ మార్చ్, 18

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక జీవనజ్యోతి ఆనంద నిలయం కాశీనగరం అప్పారావు సర్కిల్ ఓబుల వారి పల్లి మండలం నందు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కొనసాగుతుందని వివాహ పరిచయ వేదిక ఆర్గనైజర్ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు రాయుడు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు సంప్రదించ వలసిన మొబైల్ నెంబర్ సుబ్బారాయుడు స్వామి 9985033288



## ఆరోగ్యంగా ఉండేవారు ఐశ్వర్యవంతుడు..! డాక్టర్ మనీషా

అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ మార్చ్ 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్యజిల్లా రాయచోటి... ప్రస్తుత సమాజంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండే వారే ఐశ్వర్యవంతులని వీరబల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనీషా అన్నారు వీరబల్లి మండలం మట్లీ పంచాయితీ పెద్దూరులో మంగళవారం ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి అవగాహన మరియు పరీక్షలు నిర్వహణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ మనీషా మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యానికి అనేక పథకాలు అమలు చేస్తుందని వాటిని సక్రమమైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు సమావేశంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్టు మేనేజర్ టి స్వాతి మాట్లాడుతూ తమ సంస్థ ఎయిడ్స్ వ్యాధి నివారణకు అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు వైద్య శిబిరాలు రక్త పరీక్షలు వ్యాధిగ్రస్తులకు పలు రకాల మందులు అందజేస్తున్నట్లు తెలిపారు సమాజంలో హెచ్ఐవి బాధితులను చులకనగా చూడరాదని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఫ్ డి పి కోఆర్డినేటర్ రాజు ఏఎన్ఎం జ్యోతి డిఇఓ మోహన్ ఆశా కార్యకర్తలు ప్రజా చైతన్య సేవా సంఘం ఏఎన్ఎం నాగరాణి ఓ ఆర్ డబ్ల్యు చంద్రకళ సుహాసిని పి ఈ శ్రీకళ తదితరులు పాల్గొన్నారు వైద్య శిబిరానికి మండల పరిధిలోని ప్రజలు పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు పలు రకాల వ్యాధులకు మందులు ఉచితంగా తీసుకెళ్లారు వైద్య శిబిరం నిర్వహణ సిబ్బంది పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేశారు





## నేడు మండిపల్లి రామ లక్ష్మణుల జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

### అందరికీ అన్నదాన కార్యక్రమం ఉంటుంది

### మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి మార్చి 19 జన సముద్రం న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన%ు% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇద్దరి జన్మదిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నాడు మండిపల్లి నాగిరెడ్డి మెమోరీయల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొనాలని లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ తెలిపారు. అనంతరం జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ తో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల నాయకులు మండిపల్లి అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు షేక్ ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, జెకె . రెడ్డి, డీలర్ అన్వర్, రవిశంకర్, ఆర్కే హేమంత్, సయ్యద్ మక్బుద్, ముక్తార్ అహ్మద్, భాస్కర్ రెడ్డి, శంకర్, మల్లి, వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పీఎం శ్రీ నిధుల వినియోగంపై వీడని సందిగ్ధత.

**విజయపురిసౌత్ బాలికల గురుకుల పాఠశాలలో తూతూ మంత్రంగా క్రీడా కోర్టులు ఏర్పాటు**

**నిధుల వినియోగం, క్రీడా కోర్టులు ఏర్పాటుపై ఆరా తీసిన ఆ శాఖ ఉన్నతాధికారి మస్తానయ్య**

**అధికారి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పని ప్రిన్సిపల్ మేరీ మంజుల**

**పీఎం శ్రీ నిధులపై ఆరోపణల వెల్లువ**





మాచర్ల, మార్చి18,జనసముద్రం: మాచర్ల మండలం విజయపురిసౌత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై పలు ఆరోపణలు ఇప్పటికే వెలుగు చూశాయి. అయితే స్థానిక పాఠశాలలో గత సంవత్సరం విద్యార్థినుల క్రీడల సౌకర్యార్థం క్రీడా కోర్టుల ఏర్పాటుకు ఆ శాఖ అధికారులు పీఎం శ్రీ నిధులను కేటాయించారు. ఈ నేపథ్యంలో స్థానిక పాఠశాలకు మొదటి విడతగా సుమారు రూ.4 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే సుమారు నెలరోజుల క్రితం ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి, సర్వ శిక్ష అభియాన్ సీమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య స్థానిక పాఠశాలను సందర్శించి నిధుల వినియోగం, క్రీడా కోర్టుల ఏర్పాటుపై ప్రిన్సిపల్ మేరీ మంజులను వివరణ అడిగారు. ఈ క్రమంలో సదరు ప్రిన్సిపాల్ ఉన్నతాధికారి అడిగిన ప్రశ్నలకు ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో సదరు ఉన్నతాధికారి ప్రిన్సిపల్ పై అసహనం వ్యక్తం చేస్తూ ఆగ్రహించారు. నిధుల వినియోగం, క్రీడ కోర్టుల ఏర్పాటుపై తగు నివేదిక కావాలంటు ఆమెకు ఆదేశాలు జారీ చేశారు. కాగా స్థానిక పాఠశాలలో క్రీడా కోర్టులు సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జరగకపోగా తూతు మంత్రంగా నిర్మించారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే పీఎం శ్రీ నిధులను సదరు ప్రిన్సిపల్ వినియోగించ లేదని, నిధులు దుర్వినియోగం చెందాయని ఇప్పటికే పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయాలపై సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలంటు విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## 20వ తేదీన లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ బహిరంగ వేలం పాట జరుగును

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 19

లక్కిరెడ్డిపల్లి మండలం లో లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయితీకి బస్టాండు, గేటు షాపింగ్ కాంప్లెక్స్ గేటు కు 20వ తేదీ 2025 బి 26 సంవత్సరానికి వేలంపాట జరుగునని పంచాయతీ కార్యదర్శి ఎం సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశాడు ఆసక్తి కలిగినటువంటి వాళ్ళు ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చు

## పేద మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ కు 52,000 విరాళం ప్రకటించిన చైర్మన్: ముక్కారూపానంద రెడ్డి



ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చి 18

ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రుపానంద రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం ద్వారా పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ కుట్టు శిక్షణను అందిస్తున్న విషయాలను తెలుసుకున్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా.రూపానంద రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆలయం (ఆశ్రమం) చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలో పేద మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ అందించుటకు శిక్షణకు అవసరమైన కుట్టు మిషన్లు వితరణ కొరకు వారం రోజులలో ఆర్థిక సహాయం 52,000 ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారని జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మరియు కార్యాలయం మేనేజర్ మరియు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి : సామాజిక కార్యకర్త కర్నె రవి.



జన సముద్రం న్యూస్, మణుగూరు, మార్చ్ 18.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకాన్నినియోజకవర్గంలో అధికారులు పారదర్శకంగా అమలు చేయాలని,సామాజిక కార్యకర్త కర్నె రవికోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలన్నారు.నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలని, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ది దారులను ఎంపిక చేపట్టలన్నారు. మరో వైపు ఈ పథకానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటే వృత్తి నైపుణ్యం, స్టడీ సర్టిపికెట్లుతో పాటు రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని, నేటి ప్రజా ప్రభుత్వ పాలన పదిహేను నెలలుగడుస్తున్నా కనీసం గ్రామాలలో ఒక్క కుటుంబాని కి ఆహర భద్రత కార్డులు జారీ కాలేదన్నారు. పథకానికి ధరఖాస్తు చేసుకొనే యువత రేషన్ కార్డు లులేకపోవడంతో పెద్ద ఎత్తున నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు.నిరుద్యోగ యువత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు స్వీకరణలో రేషన్ కార్డు ప్రామాణిక కాలాన్ని తొలగించి, మరేదైన గుర్తింపు ను జోడించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు.




## ముష్టికుంట హైస్కూల్లో పెరవల్ డే

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మంగళవారం, మార్చి 18:- బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గోన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ... పరీక్షల సమయంలో పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తిసుకోవాలి, పరిక్షలు ఏవిధంగా రాయాలి, వారి యేక్క ఫ్యుచర్ ప్లాన్ ఏ విధింగా నిర్ణయం తీసుకోవాలో వాటి గురించి తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ... వారి యొక్క ఆనుభవాలు ఒక్కసారి గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు, కందికొండ శ్రీనివాసరావు, అప్పారావు, అప్పాచారి, చిరునవ్వుల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.



## ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో పోగోల్ నర్సింగ్ రావు అనారోగ్యం కారణంగా ఆర్థిక సాయం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి - శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పోగోల్ కార్ నర్సింగ్ గారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఆరే రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు హే రే కార్ శ్రీను ఆదేశం మేరకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -

బీసీ కులగణన పూర్తి చేసి బిల్లును ఆమోదించడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరఫున గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పకడ్బందీగా కుల గణన పూర్తి చేశారు,బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి%ొ%ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసన సభలో బిల్లునుఆమోదించిన నేపథ్యంలో మీడియా సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని పొన్నం ప్రభాకర్ గారిని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బీసీ సంఘాల నాయకులు,బీసీ ప్రముఖులు,మేధావులు పలువురు కలిసి ధన్యవాదాలు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటనికి పాలాభిషేకం... జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పులిగిల్ల బాలయ్య

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందినందుకు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలో జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వాళ్ల కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సూచన చేసి ఈరోజు అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినందుకు కాంగ్రెస్ పార్టీకి దళితుల పక్షాన ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసి పాలాభిషేకాలు చేయడం జరిగింది. అదేవిధంగా బీసీల కూడా 42 శాతం బిల్లు ఆమోదం పొంది కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది అందుకు కాంగ్రెస్ పార్టీకి మరియ రాహుల్ గాంధీ గారికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దళిత జాతి రుణపడి ఉంటదని ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడంతో యాదగిరిగుట్టకు పూర్వ వైవం - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ పై అసెంబ్లీలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ఆలయానికి పూర్వ వైభవం వస్తుంది.యాదగిరిగుట్ట దేవస్థానానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం.యాదగిరిగుట్ట ఆలయానికి దేశం నలుముల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు.గతంలో ఉన్న ట్రస్టు బోర్డుని నిర్వీర్యం చేశారు., వై టి డి పేరు అభివృద్ధి మీద స్థానికుల యొక్క భూములు తీసుకొని అభివృద్ధి చేయలేదు.ఆలయం నిర్మాణం చేసినప్పటికి భక్తులకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు. యాదగిరిగుట్ట ఆలయ వార్షిక ఆదాయం 224కోట్ల రూపాయల వస్తుంది.యాదగిరిగుట్ట కొండపైన గతంలో 8,9 ఎకరాల్లో చాలా సత్రాలు ఉండేవి.కానీ ఇప్పుడు నిద్ర చేయడానికి స్థలం లేదు.కానీ ఈ ప్రభుత్వం వచ్చాక భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల అనేక రకాల సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చన్నారు .ఇదే యాదగిరిగుట్ట లో టెంపుల్ సిటీ లో 1224 ఎకరాల భూమీ ఉంది కాని అక్కడ ఎలాంటి అభివృద్ధి జరపలేదన్నారు. ఆ భూమి లో అభివృద్ధి కోసం ఎంతో మంది దాతలు ముందుకు వచ్చిన ట్రస్టు బోర్డు లేక వెనక్కి వెళుతున్నారు. ఈ ట్రస్టు బోర్డు ద్వారా అక్కడ కూడా





అభివృద్ధి చేయవచ్చు.స్థానిక,బయట నుండి వచ్చే వేదపడితుల కోసం వేద పాఠశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు.గత ప్రభుత్వం వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పేరుమీద స్థానిక ప్రజలు భూములు,షాపులు కోల్పోయరని వారికి న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర నలుమూలల 40,50 వేల మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉంది.2000వేల నుండి 5000వేల కార్లు నిలిపేందుకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కోరామన్నారు.గతంలో ఉండే ఆచారాలు గతప్రభుత్వం నిలిపివేసింది.ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక కొబ్బరికాయ కొట్టే స్థలం, డార్మెంటరీ హాల్ ఓపెనింగ్, షాపుల పునరుద్ధరణ,ఆటోలను కొండపైకి అనుమతి, శటగోపం,లాంటి ఆచారాలను పునరుద్ధరించాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు గారి చొరవతో 350 ఆటోలు కొండపైకి అనుమతించాం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారి నిర్ణయం సాహసోపేత నిర్ణయం అన్నారు.భారత దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆలయ గోపురానికి బంగారు తాపడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కొండా సురేఖ గారి చేతుల మీదుగా ప్రారంభించు కోవడం జరిగింద న్నారు..యాదగిరిగుట్ట అభివృద్ధి విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.ఈ ట్రస్ట్ బోర్డు వల్ల యాదగి రిగుట్టకు పూర్వ వైభవం తీసుకోస్తాం. పూర్వ వైభవం తీసుకొచ్చి ప్రపంచంలో వ్యాప్తంగా శ్రీ లక్ష్మి నర సింహ స్వామి ఆశీస్సులు ఉండే విధంగా ఈ ప్రభుత్వం కృషి చే స్తోంది .ఈ బడ్జెట్ లో కూడా యాదగిరిగుట్ట అభివృద్ధి చేసేందుకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతు న్నామన్నారు.



## బీసీ రిజర్వేషన్ చేయడం చారిత్రాత్మిక ఘట్టం పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

భువనగిరి పట్టణ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నర్సింహా గారి ఆధ్వర్యంలో బీసీ సంఘ%శీ% ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్ పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి పొన్నం ప్రభాకర్ గారికి మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రభుత్వ విప్ బిర్లా ఇలయ్య గారికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మరియు దేశ వ్యాప్తంగా కుల గణన చెయ్యాలి అని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లొ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్ల. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు. విశ్వకర్మ గౌరవ జిల్లా అధ్యక్షుడు చారి. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడుసమల రవీందర్. మండల అధ్యక్షుడు కృష్ణ రెడ్డి నాకోటి రాము. ఆఫీసుకు పట్టణ అధ్యక్షుడు కల్యా నాగరాజు. శివ సిరాజ్. చిన్న గ్యాస్. పట్టణ కన్వీనర్ డాకూరి ప్రకాష్.ఎడ్ల శ్రీనివాస్. తదితరులు పాల్గున్నారు.

# ఓయూలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గ చర్య

**అక్రమ అరెస్టు నిర్బంధాలతో తమ గొంతును నొక్కలేరు**

**-బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.18)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:–ఓయూలో విద్యార్థులు నిరసన ధర్నాలు చేయవద్దంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయంపై బిఆర్ఎస్వి భగ్గుమంది.ప్రభుత్వం చేసిన ఉత్తర్వులు వెంటనే వెనుక్కి తీసుకోవాలని టిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ అన్నారు.మంగళవారం రోజున బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.మున్నా లను ఉదయం వారి ఇంటి వద్ద ముందస్తు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి బీబీనగర్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా జక్కినగేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండె ధైర్యం పౌర సమాజానికి పెద్ద దిక్కైన ఓయూలో విద్యార్థి ఉద్యమాలను నిషేధించడం దుర్మార్గమైన చర్య.తెలంగాణలో ప్రజాపాలన అందిస్తామని



సీఎం రేవంత్ రెడ్డి పదే పదే ప్రకటిస్తూ,సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదిక అయిన ఓయూలో విద్యార్థులు నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయం.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి దొడ్డి దారిన రావచ్చు,కానీ ఓయూ విద్యార్థులు విద్య,నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్పా,విద్యాశాఖను తనదగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని రద్దు చేయాలనీ కుట్రలు మానాలని డిమాండ్ చేస్తున్నాం. 100 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా నిర్బంధాలను కొనసాగించ లేదు. సమాఖ్య రాష్ట్రములో కూడా ఎన్నడు ఇలాంటి ఆంక్షలు రేవంత్ రెడ్డిల ఎవరు నిర్బంధాలను విధించ లేదు. ముల్కి ఉద్యమాలు,తెలంగాణ ఉద్యమాలు, సామజిక ఉద్యమాలకు ప్రజల తరుపున మాట్లాడే గొంతుకలు ఓయూ విద్యార్థులు అలాంటి విద్యార్థులను స్వేచ్ఛ హరించే సర్క్యూలర్ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం.అరెస్టులు నిర్బంధాలతో ప్రజాపాలన చేయలేరు సీఎం రేవంత్ రెడ్డి.మీరు ప్రజాపాలన గాలికి వదిలేసి ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయకుండా నిర్బంధాలతో,అరెస్టులతో తమ గొంతు లను నొక్కలేరన్నారు.మీకు దమ్ము,ధైర్యం ఉంటే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ కార్యకర్తల ప్రోగ్రాంలకు అనుమతులు అవసరం లేద కానీ,సమస్యలమీద మాట్లాడితే కేసులా, తెలంగాణ సామాజిక ఉద్యమాలకు ప్రజలతరపున మాట్లాడే గొంతుకలు ఓయూ విద్యార్థులని అన్నారు.అలాంటి వారిని స్వేచ్ఛ హర్షించే విధంగా ఉన్న సర్కాలర్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రాజీవ్ యువవికాస పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

**- వెల్దండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్**

వెల్దండ,మార్చ్,19(జనసముద్రం న్యూస్)



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాస పథకాన్ని ప్రారంభించిందని వెల్దండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్రెడ్డి నిరుద్యోగ యు వతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని ముది గొండ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసపథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని,స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఎర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వార రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ.4 లక్షల వరకు రాయితీతో రుణం మంజూరు చేయనుందని తెలిపారు. 60–80%వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అన్నీ సంక్షేమ పథకాలు రెండు కళ్ళలాగా అమలు చేస్తూ అన్నీ ప్రాంతాలను, అన్నీ వర్గాలకు న్యాయం చేస్తున్నాడన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండటం ఖాయమని పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండిన వరి పంటకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు ఇచ్చి ఆదుకోవాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.18)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం రామకృష్ణాపురం,పెంచికల్ పహాడ్ గ్రామాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండలం రామకృష్ణాపురం,పెంచికల్ పహాడ్ గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి సిపిఎం నాయకత్వం పరిశీలన చేశారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఒక రామకృష్ణాపురం గ్రామంలోనే 40 మందికి పైగా రైతులది 200 ఎకరాలకు పైగా వరి పంట నీరు లేక ఎండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు.వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి నోటి కాడికి వచ్చే దశలో వరి ఎండిపోతుంటే రైతులు ఎండిపోయిన పొలాలను చూసి తల్లడిల్లుతున్నారని అన్నారు.ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా గత 30 రోజులుగా రైతులు పంట పొలాలు ఎండిపోయి ఆవేదన పడుతుంటే స్థానిక ప్రజా ప్రతినిధులకు,జిల్లా అధికారులకు రైతుల గోస,వారి బాధ ఇనిపియ్యడం లేదా కనిపియ్యడం లేదా అని నర్సింహ అన్నారు.ప్రభుత్వము ఇప్పటికైనా బెషజాలకు పోకుండా ఎండిన పంట పొలాలను పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఇప్పటికైనా భువనగిరి పట్టణ పరిధిలోని గచ్చుబాయి చెరువు నుండి సాయిరెడ్డి కుంట,సంగరోని చెరువు నింపితే ఉన్న కాస్త పంట పొలాల నన్న కాపాడుకోవచ్చు అని అన్నారు.ఆ చెరువులు నింపితే పశువులకు,మేకలకు, గేదెలకు,గొర్రెలకు తాగడానికి నీళ్లు కూడా అందించవచ్చని ప్రభుత్వము ఎప్పటికైనా నీళ్లు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని నర్సింహ కోరారు.రైతాంగాన్ని ఆదుకోవాల ని,ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాలో రైతులు, కూలీలు,అన్ని వర్గాల




ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య,రైతులు పన్నాల రామ్మోహన్ రెడ్డి,మల్లారెడ్డి,బాల్ రెడ్డి,మహేందర్ రెడ్డి,దాన్ రెడ్డి,కొంతం నరేష్ రెడ్డి,వారాల సంతోష్ రెడ్డి,సిలువేరు మైసయ్య,చిన్నం సత్తయ్య,సిలువేరు పోశయ్య,గడ్డం కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓసి నిరుద్యోగ పేద యువకులకు ఆర్థిక సహాయాన్ని అందించాలి

**బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బెక్కరి సురేష్ రెడ్డి**

వెల్దండ,మార్చ్,19(జనసముద్రం న్యూస్)




రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సబ్సిడీ రుణాలను అందించే విధంగానే ఓసి లలో ఉన్న నిరుపేద నిరుద్యోగ యువకులకు సబ్సిడీతో రుణాలను అందజేయాలని వెల్దండ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు..ఓసీలలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని అన్నారు.వారికి కూడా సబ్సిడీ రుణా లు అందజేస్తే ఆర్థికంగా నిలదొక్కుకుంటారని అన్నారు.ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.



## సుంకిరెడ్డి మెగా జాబ్ మేళాని. అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

**టాస్క్ సి.ఓ.ఓ.చైర్మన్. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్. మంగళవారం అమనగల్ పట్టణ కేంద్రంలోనీ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్.ఆధ్వర్యంలో ఆమనగల్ మండల నిరుద్యోగ యువతీ,యువకులతో జాబ్ మేళాకి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది...ఈ సంధర్భంగా.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.మాట్లాడుతూ.నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ,యువకులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 25 వ తారీఖు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోC.K.R ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి మెగా జాబ్ మేళనిప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని,50 కి పైగా కంపెనీలతో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళ ద్వారా 5,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల అందించడమే లక్ష్యంగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని,జాబ్ మేళా యొక్క వివరాలను ప్రతి నిరుద్యోగికి తెలియపరచి,వారిని చైతన్య పరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉద్యోగ అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సంధర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ..ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,అభినవ్ రెడ్డి,అండేకర్ రాజశేఖర్,మల్లేష్ నాయక్,దుడ్డు కృష్ణ,శాంతిలాల్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను మరియు అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 19

124 డివిజన్ ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. అదేవిధంగా రాజీవ్ గాంధీ నగర్లో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే అంగన్ వాడి కేంద్రంలో హాజరు పట్టి సరిగ్గా నోట్ చేయడంలేదని, రోజువారి వచ్చే పిల్లలను హాజరుపట్టి లో పొందుపరచాలని, పిల్లలకు శుభ్రమైన భోజనం మరియు గుడ్డు ఇస్తూ చదువు చెప్పాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్, జానీ, ఖాజా, పద్మ, రేఖ, రైమ, ముంతాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## హుజురాబాద్ వేదికగా మరిన్ని టోర్నమెంట్ లు జరగాలి ప్రణవ్.

**- ముగిసిన హాకీ టోర్నమెంట్..**

**- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్..**

జనసముద్రం న్యూస్:(మార్చి 18)హుజురాబాద్.హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ ముగిసింది.చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్,నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా,నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది.హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేకరకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని,రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా,వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని,మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు.హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం మార్చి 18: మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల




వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్ష, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చిన కాంగ్రెస్ శ్రేణులు**

**బిల్లు ఆమోదంతో మిన్నంటిన సంబురాలు**

**పార్లమెంటులో చట్టం చెయ్యాల్సిన బాధ్యత బిజెపిదే**

**శంతన్ రామరాజు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,**

**బిసి సంక్షేమ సంఘం రాష్టకార్యదర్శి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 18 మహబూబాబాద్. పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్42శాతం బీసీ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. సోమవారంనాడు బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో స్థానిక అంబేద్కర్ సెంటర్లో శంతన్ రామరాజు నాయకత్వంలో మహబూబాబాద్ కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం




టపాసులు కాల్చి తమ ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినమాట నిలబెట్టుకుందని సంతోషం వ్యక్తంచేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల్లో వాటా పెంచుతూ విద్య, ఉపాధి, పదోన్నతుల్లో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. అసెంబ్లీ వేదికగా బీసీ బిల్లును ఆమోదింపజేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి బీసీ రుణపడి ఉంటారని ఆకాంక్షించారు. బిసి బిల్లును అసెంబ్లీ ఆమోదించినట్టుగానే పార్లమెంటులో చట్టం చెయ్యాల్సిన బాధ్యత బీజేపీదేనని అన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాలైన బిఆరెస్, బిజెపి, వామపక్షాలు కేంద్రంపై వత్తిడితెచ్చి లోక్ సభలో బిసిబిల్లును ఆమోదించే భాధ్యతను ఎత్తుకోవాలని డిమాండ్ చేశారు. ఏదేమైనా బిసిబిల్లు ఆమోదం పొందడం బీసీల భవిష్యత్తుకు భరోసా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసి సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు మానుకోట శాసనసభ్యులు డా. బి. మురళీ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే సురేందర్, మహ్మద్ నాసర్, గుగులోత్ రాములు నాయక్, రామరాజు ప్రవీణ్,టౌన్ మహిళా అధ్యక్షురాలు ఆనంతుల రాజమ్మ,బొమ్మరాజు కుమారస్వామి, సోమారపు వీరస్వామి, విద్యార్థి సంఘనేత సోమన్న, లింగోజు సరస్వతి, గోనె శ్యామ్ రావు, లక్ష్మి నర్సింహారావు, రాపాక పద్మ, ఆవేత్ కుమార్ పటేల్, కొండి సాయికిరణ్ నేత, మార్గం శైలు సురేష్, గుగులోత్ బాలకిషన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవచేసి రాయరావుపేటలో ప్రభుత్వ భూమిలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

–సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 18)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేటలో సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవచేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున బీబీనగర్ మండలంలోని రాయరావుపేటలో సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసిన స్థలాన్ని పరిశీలించి,గత ప్రభుత్వం నాటిన బోర్డు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గతంలో సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ నేటికీ ఇండ్ల నిర్మాణం కాలేదని అన్నారు. 2021 లో మరోసారి సిపిఎం ఆధ్వర్యంలో పేదలు చేసిన పోరాటం ఫలితంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి బోర్డు నాటారే తప్ప ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంచేసి ఇవ్వడానికి కట్టుబడి ఉందని చెప్పుతున్నది కనుక,ఎమ్మెల్యే చొరవ చేసి ఇంటి స్థలం లేని పేదలను,అర్హులైన పేదలను గుర్తించి ఇట్టి స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఎరుకలి ఎల్లయ్య గౌడ్,రేసు రామచంద్రారెడ్డి,ఎర్రనోళ్ల లక్ష్మయ్య,మెట్టు వినోద్ కుమార్,ఎండి షరీఫ్,ఎండి బాబా,గాడి కృష్ణ,బండ యాదగిరి,బండ శివకుమార్,పసుపుల నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో నిబంధనలకు విరుద్ధంగా హాస్పటల్

### నిర్వహణ చేస్తున్న సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ సీజ్

జనసముద్రం న్యూస్ : మార్చి 18 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) ధర్మారం మండల కేంద్రంలోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ నందు సోమవారం రాత్రి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లు చేయుచున్నారు. అనే సమాచారం మేరకు జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి . అన్నా ప్రసన్న కుమారి , డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది , పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నర్సింగ్ హోమ్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ , పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ( గర్భస్థ శిశువు లింగ ఎంపిక నిషేధిత చట్టం) నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషిన్ , ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగినదని జిల్లా వైద్య అండ్ ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఈ నర్సింగ్ హోమ్ కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుచున్నారు. ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు అనగా సివిల్ వర్క్స్ నడుచుచుండగా అదే అపరిశుభ్రమైన వాతావరణం లో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. కనీస పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదు. సరిగా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదు. చట్ట ప్రకారం రెండు సంవత్సరముల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరచవలసి ఉండగా అలా చేయడం లేదు. డా. లావణ్య, గైనకాలాజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా వారితో పాటు అర్హత లేకున్నా డా శ్రీనివాస్ , ఎం. బి. బి. ఎస్. కూడా స్కానింగ్ చేస్తున్నాడు. డా. లావణ్య వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదు. స్కానింగ్ రికార్డులకు, ఫామ్ ఎఫ్ లకు మరియు ఒ.పి. రిజిష్టర్ లో ఉన్న వివరాలకు పొంతన కలవడం లేదు. ఇలాంటివి గర్భస్థ



శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లను నిర్వహించుచున్నారు అనుటకు అస్కారం కలుగుచున్నవి. అనుమతి లేని డాక్టర్ లు కన్సల్టేంట్ గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుచున్నది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపు తున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక పోలీస్లువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జెవైజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### మృతుడి కుటుంబానికి అండగా ఉంటా బిఆర్ఎస్ నాయకులు జడల యషీల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 18)జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో వేముల నర్సింగరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తన వంతు సహాయంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యషీల్ గౌడ్ రూ. 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు చేతుల మీదుగా అందజేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,పుట్ట వీరేష్,మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్,బిఆర్ఎస్ యువజన నాయకులు రాసారు లింగస్వామి,జనగాం మహేష్,పుట్ట సైదులు,మేకల మహేష్,గడసందుల మహేష్,నరేష్ గ్రామ పెద్దలు,మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కొడుకుని కోల్పోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 19

124 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న ఎమ్.డి మహబూబ్ పెద్ద కుమారుడు సమీర్ (25 సంవత్సరాలు) ఈ నెల 11 వ తేదీన కారులో వెళ్తుండగా సంగారెడ్డి ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇట్టి విషయమై చింతిస్తూ మంగళవారం నాడు మహబూబ్ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆక్సిడెంట్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పరిధికి రావడంతో కార్పొరేటర్ సీ ఐ కి ఫోన్ చేసి ఆక్సిడెంట్ వివరాలు తెలుసుకున్నారు. చిన్న వయస్సులో వ్యాపారంలో కోటి రూపాయల వరకు కుటుంబానికి సంపాదించిపెట్టిన చెట్టంత కొడుకు పోయి బాధపడుతున్న సమీర్ అమ్మా నాన్నలకు, తమ్ముడు, చెల్లికి కార్పొరేటర్ ధైర్యం చెప్పి. ఎల్లప్పుడూ ఏ ఆపదా వచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పారు. కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్ తదితరులు ఉన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియజేసిన చింతల సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 18) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకి శుక్రవారం నుండి బోర్డు ఎగ్జామ్స్ ప్రారంభం కానున్న సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకి జామెంటరీ బాక్సులు(పరీక్ష సామాగ్రి )ని విద్యార్థులకి బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని,అలాగే పోయిన సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడ మండలం మొదటి ర్యాంకు సాధించాలని ఆయన విద్యార్థులని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,ఏఏపిసి చైర్మన్ ఎరుకల నవ్య,కనకబోయిన రాజమల్లేష్,చిన్నగాళ్ల అశోక్,అరుమూళ్ళ శ్రీకాంత్,గాండ్ల రవి,మేకల మహేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 18 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్ పదవ తరగతి 30 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 18మహబూబబాద్ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలన్నారు, జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ( ఎన్ఆర్ఈజీఎస్ ) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు,విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీ ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## పైన భానుడి భగ భగలు.
## మహాలక్ష్మీ పథకానికి పెరుగుతున్న ఆదరణ





జనసముద్రం న్యూస్ 18 మార్చి
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం సజావుగా కొనసాగుతూనే ఉంది. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్ టి సి బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయం విధితమే. పైన భానుడి ప్రతాపం (ఎండలు) పెరిగినప్పటికినీమహిళాప్రయాణికులు తమ ప్రయాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు. జమ్మికుంట నుండి హుజురాబాద్ దిశగా వెళ్లే ఆర్.టి.సి.బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఎండలను సైతం లెక్కచేయకుండా ఆధార్ కార్డుల ద్వారా వివిధ ఫంక్షన్ లు, దశదినకర్మలు, పట్టణాలలోని పేరొందిన హాస్పిటళ్ళకు, బంధువుల క్షేమ సమాచారాల కోసం మహిళా మణులు ఈ మహాలక్ష్మి పథకాన్ని సౌకర్యాన్ని పెద్ద మొత్తంలో వినియోగించుకుంటున్నారు. వేసవిలో కూడా ఈ పథకానికి తగిన ఆదరణ విచ్చలవిడిగా లభిస్తుందని, మహిళల్లో సంబరాలు అంబరాన్ని అందుకున్నాయని, హుజురాబాద్ బస్టాండ్ లో మహిళా ప్రయాణికులు చెబుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చిన్న శంకరంపేట మండలం
జనసముద్రం న్యూస్ మార్చి 18 మెదక్ జిల్లా
చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు. నీరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మన్నన్, మధుసూదన్, ప్రవీణ్ ,శేఖర్, నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు
## మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు బీసీ కులగణన చేపట్టి నిన్నటి సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు రెండు బిల్లులు పెట్టి పాస్ చేయించడం జరిగింది.
ఈ సందర్భంగా బీసీ సమాజం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యమన్నకు, తెలంగాణ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ..
ఈ సందర్భంగా చొప్పదండి మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అక్కడ కూడా నెగ్గేల మన రాష్ట్ర కేంద్ర మంత్రులు చొరువ తీసుకోవాలని కోరడం జరిగింది, బీసీ రిజర్వేషన్ తో రాజకీయంలో విద్యా ఉద్యోగంలో బీసీలకు తగిన అభివృద్ధి జరుగుతుందని మాట్లాడడం జరిగింది.



## 25.70 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత




జనసముద్రం న్యూస్,మార్చ్ 18
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా
చిన్నశంకరంపేటమండలం గవ్వల పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నీలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. రాష్ట్ర టాస్క్ ఫోర్స్ వివరాలు మేరకు నమ్మదగిన సమాచారం మేరకు శ్రీనివాస్ అనే వ్యాపారి అక్రమంగా నిలువ ఉంచిన సుమారు25.70 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నమన్నరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు స్థానిక ఎస్సై నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## ఘట్కేసర్ జామా మసీద్ కు ఇఫ్తార్ విందుకు
## ప్రభుత్వం లక్ష రూపాయలు కేటాయింపు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.18)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-
తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రంజాన్ మాసంలో తెలంగాణలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు కోసం లక్ష రూపాయలనుప్రభుత్వంతరుపునఇవ్వడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగింది.అదేవిధంగా ఘట్కేసర్ లోని జామా మసీద్ కూడా కేటాయించడం జరిగింది.
మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ కలెక్టర్ ద్వారా లక్ష రూపాయల చెక్కును మసీద్ కమిటీ వారు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి ఎంఏ.రెహమాన్,మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖయ్యూమ్,యూత్ ఉపాధ్యక్షుడు రఫీయుద్దీన్,మామిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ
## చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి ,ధన్యవాదాలు తెలిపిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్, జైపూర్ మార్చి 18:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జైపూర్ మండలంలోని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గంగిపెల్లి గ్రామ పంచాయతీ నందు మంగళ వారం 10 నూతన ఇండ్లు నిర్మించుటకు మార్కింగ్ ఇచ్చి, భూమి పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా జైపూర్ మండల ఎంపిడిఓ గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తుందనీ,5దఫాలుగా లక్ష చొప్పున ప్రభుత్వం లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.
ఈ సంధర్బంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, చెన్నూర్ ఎంఎల్ఏ గడ్డంవివేక్ వెంకటస్వామి కి ధన్యవాదాలు తెలియజేశారు . గంగిపల్లి కాంగ్రెస్ నాయకుడు రిక్కుల లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గంగిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొని ,120మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు చెన్నూర్ ఎంఎల్ఏ గడ్డంవివేక్ వెంకటస్వామి కి,ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులకు,సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ధన్య వాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బన్సిలాల్ , హౌసింగ్ డిఈ మునేందర్, జైపూర్ ఎంపిడిఓ జి.సత్యనారాయణ, జైపూర్ తహశీల్దార్ వనజ రెడ్డి, జైపూర్ ఎంపీఓ శ్రీపతి బాపు రావు , గంగిపల్లి గ్రామపంచాయితికార్యదర్శిఏ.సత్యనారాయణ, యితర అధికారులు, గంగిపల్లి మాజీ సర్పంచ్ పాలమాకులు లింగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు రిక్కుల లక్ష్మీ నారాయణ రెడ్డి,నరెడ్ల రాజిరెడ్డి,గంజి రాజన్న,జనంపల్లిబాణేష్,శీలంవెంకటేష్లబ్దిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుంది
## -వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కృష్ణసాగర్ రావు






యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.18)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :
భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన భారతదేశంలో ఏక కాలికఎన్నికలసంస్కరణలకార్యాశాల నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కె.కృష్ణసాగర్ రావు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుందని అన్నారు.ఎన్నికల ఖర్చు తగ్గుతుందని ప్రజాస్వామ్యం ఎన్నికల నోటిఫికేషన్ లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా సత్వర అభివృద్ధి జరుగుతుందని అవినీతి లేని భారతం నిర్మించడం జరుగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చారని తెలిపారు.కావున ప్రజల్లోకి విస్తృతంగా తీసుక వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ దేశ ప్రధాని తీసుకున్న అన్ని కూడా మంచి ఫలితాలు లభించాయి.ఇది కూడా అలాగే మంచి ఫలితం ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల నిర్వహించి ప్రజల్లోకి అవగాహన కల్పించాలి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఇండక్షన్ జిల్లా కోకన్వీనర్ పిసారి తిరుమల్ రెడ్డి,ముచ్చల సాయి కిరణ్,బిజెపి నాయకులు పాశం భాస్కర్,గూడూరునారాయణరెడ్డి,పోతంశెట్టిరవీందర్, సిఎన్ రెడ్డి దాసరి మల్లేశం,కర్నాటి ధనుంజయ్,ఎలె చంద్రశేఖర్,మాయ దశరథ,పట్నం శ్రీనివాస్,నీలం రమేష్,కోళ్లబిక్షపతి,పన్నాలచంద్రశేఖర్‌రెడ్డి,వైజయం తి,మహేశ్వరి,యటపెంటయ్య,కందురిఅచ్చయ్య, పట్నం కపిల్,కస్తూరి మాధురి,ఫకీర్ రాజేందర్ రెడ్డి,దశరథ,సురేష్‌రెడ్డి,వినోద్,శ్రీధర్‌రెడ్డి,రమేష్,కృష్ణ ,గంగేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి వేడుకలు

జనసముద్రం న్యూస్, కోహెడ,
మార్చి 18: (కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మంగళ వారం మాజీ శాసన సభ్యులు కీ?శే? శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ 6వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.
మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్‌గాజులవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రం లో అంబేద్కర్ కూడలి వద్ద మాజీ శాసనసభ్యులు బొమ్మ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల ఏఎంసి వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి, వరికోలు మాజీ ఎంపీటీసీ బోయిని జయరాజు, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, చింతకింది శంకర్ ఏఎంసీ డైరెక్టర్ గదాసు రాజు, గూడ స్వామి, బత్తిని వెంకన్న, గొట్లమిట్ట మాజీ సర్పంచ్ బోలుమల్ల చంద్రయ్య కందుకూరి రాములు, బండారి శ్రీశైలం, వట్టిపల్లి పద్మరెడ్డి, అంబేద్కర్ సంఘం మాజీ ప్రెసిడెంట్ మంద మల్లేశం, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు నంగునూరి శీను బైరి సుధాకర్,రాచూరి లింగయ్య, తూటి చంద్రారెడ్డి జేరిపోతుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో
## స్పోర్ట్స్ డ్రస్ లో ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్,మార్చి18,మాచర్ల, వెల్దుర్తి. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించనున్న ఈ క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాల్లోమాచర్లశాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పోర్ట్స్ డ్రెస్ లో క్రీడా మైదానంలో క్రికెట్ ఆడుతూ సేద తీరారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు షటిల్, త్రోబాల్, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, కబడ్డీ, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్,అథ్లెటిక్స్‌వంటిపోటీలను ఏర్పాటు చేశారు.



# శాసనసభలో బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం అభినందనీయం

## -బిసి సంఘం రాష్ట్ర నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ కుర్మ

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.18)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
బిసిలకు విద్యా,ఉద్యోగాలు,స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు అన్ని పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సామాజికవేత్త డా.ర్యాకల శ్రీనివాస్ కుర్మ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం రోజున ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్‌లో చట్ట రూపం దాల్చితే విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోబీసీలకు42శాతంరిజర్వేషన్లులభిస్తాయని,బీసీల రిజర్వేషన్ల కల్పనకు అన్ని పక్షాలు మద్దతివ్వడం హర్షణీయం అన్నారు.బీసీలను ఇప్పటివరకు అన్ని రాజకీయపార్టీలుఓటుబ్యాంకుగావాడుకున్నాయని,కానీ నేడు రాష్ట్రంలో జరుగుతున్న కీలక పరిణామాల నేపథ్యంలో అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు




మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు.బిల్లుకు బేషరతుగామద్దతుతెలిపినబీఆర్ఎస్,బిజెపి,ఎంఐఎం, సిపిఐ పార్టీ నేతలకు బిసి సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామని చెప్పారు.బిసి బిల్లు తదుపరి ఆమోదం కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.బిసి రిజర్వేషన్ బిల్లుకు న్యాయ పరమైన చిక్కులు లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బిసిలకు తరతరాలుగా జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంట్‌వేదికగాతమగళంవినిపించాలన్నారు.
అలాగే ప్రయివేట్ రంగంలో సైతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు.శాసనసభలో బిసి బిల్లు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదని,కేంద్రాన్ని ఒప్పించి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని,సాగర్ యాదవ్ స్పష్టం చేశారు.బిసి బిల్లు పార్లమెంట్ ఆమోదం పొంది,రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బిసి బిడ్డలంతా సంతోషిస్తారని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికలు,ఉద్యోగ నోటిఫికేషన్లలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# అఘోరి, డప్పు ఒక మూఢనమ్మకం. పుస్తకాలు జీవిత మార్గాలు







జనసముద్రంన్యూస్ 18 మార్చి
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
భారతదేశ చరిత్రలో అఘోరి, డప్పు వాయిద్యాలు ఒక మూఢనమ్మకాలు వాటిని చెరపేయాలని తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం.పద్మ తెలిపారు.
కాసుల కోసం కక్కుర్తి పడే వ్యక్తులు డప్పు వాయిద్యాలు చేత పట్టుకొని శవాల మీద వ్యాపారం చేయడం గమనార్హం.
ఇటువంటివ్యక్తులు సొసైటీకి చాలా ప్రమాదకారులు. డప్పు పట్టుకొని శవాల మీద పైసలు ఏరుకోవడం మన సాంప్రదాయం కాదు.
ప్రజలు అంధాకారం వీడి వెలుగులోకి రావాలని సూచించారు.
నేటి యువత పలక, బలపం, పుస్తకాలు చేబట్టి తమ జ్ఞానాన్ని,సాంకేతికనైపుణ్యాలనుపెంపొందించుకోవాలని తెలిపారు. ఇటీవల జమ్మికుంట పట్టణంలో డప్పు, గిన్నిస్ రికార్డులు అంటూ ఓ వ్యక్తి ... పలువురిని మభ్యపెడుతూ యువతను తప్పుదారి పట్టించడం చర్చినీయాంశంగా మారింది. అటువంటి డప్పు వాయిద్యాలకు స్వస్తి పలికి ఆ మూఢత్వము కు దూరంగా ఉండి సభ్య సమాజం గౌరవించేలా తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు తమ తమ పిల్లలను బడులలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు.
ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏనాడు కూడా దళిత సామాజిక వర్గానికి డప్పు వాయిద్యాలు ఇవ్వబడలేదు. ఊరికో"బడి"నిర్మించాలనితెలియజేసిన విషయం విధితమే. కానీ అందుకు భిన్నంగా గ్రామాలలో, పట్టణాలలో సైతం ఈ అంధత్వ విషయాలను ఇంకా కొనసాగిస్తున్నారు.
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన మేధావి వర్గాలు ఈ విషయములో ఆలోచించి ఇటువంటి విధానాలకు చిరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఉంది.
అఘోరి పేరుతో బూడిద పూసుకొని, మానవ అస్థిపంజరం చేతబట్టి మీకు మంచి చేస్తాం అంటూ.వాడలలో,వీధులలోతిరిగేవారినినమ్మబోకండి. ఇటువంటి ఆకృత్యాలకు గ్రామాలలో, పట్టణాలలో విద్యార్థులు, యువత బహుదూరంలో ఉండి తగు విధంగా వ్యవహరించాలని, పుస్తకాలు జీవిత మార్గాలు అని ఈ నవయుగ సమాజానికి రాం.పద్మ ఒక సంకేతం ఇచ్చారు.

# పదవ తరగతి విద్యార్థులకు జమెంటరీ బాక్సులు,పరీక్ష సామాగ్రి అందచేసిన కునూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.18)
భువనగిరిమండలంబస్వాపూర్‌గ్రామంలోమంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు విడికోలు సమావేశం నిర్వహించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులసమక్షంలోజెడ్పిహెచ్ఎస్ బస్వాపూర్ స్కూల్లో ఉన్నా 10వ తరగతి విద్యార్థులకు ఫైనల్ పరీక్ష రాయడానికి మా సహకారంగా కావాల్సిన వస్తు సామాగ్రి పెన్నులు, జమెంటరీ బాక్సులు అందచేసిన కునూర్ గ్రామ బిఆర్ఎస్‌పార్టీగ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్.
ఈ సందర్భంగా పాశం మహేష్ మాట్లాడుతూ పరీక్షకు సిద్ధం అయిన విద్యార్థి,విద్యార్థులకు తగిన





సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.విద్యార్థిలకు పరీక్ష రాయడానికి కావాల్సిన పరీక్ష సామాగ్రి అందించినందుకుప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుపాశంమహేష్‌కికృతజ్ఞతలు తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు

# కార్మికులకు హైపవర్ వేతనాల అమలు నిర్ణయం తీసుకోవాలి : ఏఐటీయూసీ వై రాంగోపాల్.

జనసముద్రం న్యూస్, మణుగూరు,మార్చి 18.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు చలిచాలని జీతాలతోకుటుంబపోషణమధ్యకొట్టుమిట్టాడుతున్నారని,హైపవర్‌వేతనాలు చెల్లంచేలా బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం చేయాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచిసెక్రటరీవై.రాంగోపాల్ తెలంగాణ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.
పి వీ కాలనిలోని కెయల్ మహేంద్ర భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తగుచర్యలు తీసుకోవాలని మజ్జిక ఒఆర్ యస్ ప్యాకేస్ అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కాంట్రాక్టర్ల ఆర్థిక దోపిడీని అరి కట్టెందుకు ఆనాడు బ్యాంకుల ద్వారా జీతాలు ఇప్పించి సి యం పి యఫ్ వైద్యం అందించాలని పోరాటం చేసి సాధించమని అన్నారు. సీఎం పిఎఫ్ లెక్కల వివరాలు పూర్తిగా తెలియడం లేదని పూర్తి వివరాలతో కూడిన సి యం పి యఫ్ లెక్కల పాస్ బుక్ లు కాంటాక్ట్ కార్మికులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు



వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా కార్యదర్శి ఆదేర్ల సురేందర్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు ఏఐటీయూసీ చేసిందని లాభాల్లో నుండి ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీదే అని అన్నారు. ఐ టి ఐ చేసిన కాంట్రాక్టు కార్మికుల పిల్లల గుర్థించి ఆపరేంటీషిప్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ పురోగాభివృద్ధికి పాటుపడుతూనే హక్కులకోసంఐక్యంగాపోరాటంచేసిసాధించుకొవాలనిపోరాటాల ద్వారానే హక్కులు సాధ్యం అవుతాయని అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆఫీస్ బెరర్ శనిగరపు కుమారస్వామి, స్టోర్స్ సివిల్ పిట్ సెక్రెటరీలు శరత్ శివ ,మరియు రాజెందర్, సమ్మయ్య, వీరబాబు, దుర్గారావు,శ్రీను,రామకృష్ణ, ఆదాము సీతారాములు, ఉపేంద్ర,ఈశ్వరి,అలవేలు, భాష ,శ్రీవాణి ,ఇమామి, తదితరులు పాల్గొన్నారు.

# గణితం సైన్స్ ఒలింపియాడ్ రాష్ట్ర జిల్లా స్థాయిలో పథకాలు సాధించిన రుక్మాపూర్ సైనిక్ విద్యార్థులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్ మండలం చొప్పదండి, జిల్లా కరీంనగర్ విద్యార్థులు ఇటీవల జరిగిన ఎస్ఓఎఫ్ ఒలంపియాడ్ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి గణితం ఒలింపియాడ్ మరియు సైన్స్ ఒలింపియాడ్ టెస్ట్ లలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా 12 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు మెరిట్ సర్టిఫికెట్స్, ఇంకో ఇద్దరు విద్యార్థులు హయ్యర్ లెవెల్ కి ఎంపికయ్యారు.
ఈ విద్యార్థులను గణిత ఉపాధ్యాయుడు ప్రమోద్ రాజును, సైన్స్ ఉపాధ్యాయురాలు గౌతమి కృష్ణ



కుమారిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసి.రావు మరియు ప్రిన్సిపాల్ జి.కాళహస్తి లు అభినందించారు.

# శ్రీనివాసల సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నుల పంపిణి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తెలంగాణ శ్రీనివాసల సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సంకల్పంతో సైనికుడికి గన్ విద్యార్థికి పెన్ అనే నినాదంతో సమాజ సేవలో భాగంగా జడ్పీహెచ్ఎస్ బాలుర మరియు బాలికలకు 100 మందికి ఒక్కొక్కరికి రెండు పెన్నుల చొప్పున పెన్నుల పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గోగులకొండ శ్రీనివాస్ మాడురి శ్రీనివాస్ నలుమాచు శ్రీనివాస్ సిరిపురం శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్ పెంటి శ్రీనివాస్ చిర్ర శ్రీనివాస్ పొన్నం శ్రీనివాస్ కొత్తూరు శ్రీనివాస్ మాచర్ల శ్రీనివాస్ కనకం శ్రీనివాస్ కట్ట శ్రీనివాస్ చిల్ల శ్రీనివాస్ బాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల రథోత్సవం





(జనసముద్రంన్యూస్ చింతపల్లి)మార్చి 18
చింతపల్లిమండలంపరిధిలోనితీదేడు(వెంకటంపేట)గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవంనకు వేలాది భక్తులు వచ్చారు.గ్రామ ప్రజలు, భక్తులు రథోత్సవంనుతేరును సంతోషం తో గుంజడం జరిగింది. అదేవిధంగా అంగరంగ వైభవంగా కనులపండుగగా కనులవిందుగాహోలిపండుగానురంగులనుపూసుకుంటు ఆనందం తో జరుపుకున్నారు.
ఈకార్యక్రమంలో చింతపల్లి ఎస్సై బి .యాదయ్య తీదేడు మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, కొరివి యాదగిరి,కలగొని యాదగిరి, కాయితి బుచ్చి రెడ్డి,మర్రు పాండురంగారావు,గొడుగు సత్తయ్య,సోనాగంటి కృష్ణామా చారి,మునగాల గురువా చారి,సోనాగంటిగోవర్ధనాచారి,గొడుగుసత్తయ్య,ఐతమోని మల్లయ్య,గునమోనిశ్రీనివాస్, దాసరి ముత్తయ్య,తిరుమని పాపయ్య,మోర కిరణ్ బాబు,గునమోని శ్రీనివాస్, కొండల్,స్థిరములు,కేశవచారి,లక్ష్మీపతి,బృంగివెంకటయ్య, తిరుమనిచంద్రశేఖర్,మర్లశేఖర్,శంకర్,భారత్, ఆంజనేయులు,ధరణిపతి రమణ రావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ ల బిల్లు రాష్ట్రానికే కాదు దేశానికి ఆదర్శం : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

జనసముద్రం న్యూస్, కరకగూడెం, మార్చ్ 18.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులఘనన నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం చేసుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,టైగర్ రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ
బీసీల బిల్లు రాష్ట్రానికి కాదు ఈ దేశానికి ఆదర్శం



అంటూ, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విప్లమాత్మక ఆడుగన్నారు. క్యాబినెట్ మంత్రులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో పాలాభిషేకం స్వీట్ల పంపిణీ



చొప్పదండి(జనసముద్రం న్యూస్)మార్చ్ 18:
తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వములో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీలకు స్థానిక సంస్థల్లో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ అధ్యక్షులు చందు ఆద్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ ,తోడేటి డేవిడ్, దుస కైలాసపతి, మావురపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పెద్ది శ్రీనివాస్, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్,అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి, చీకట్ల గంగారాజు యామ తిరుపతి, గర్శకుర్తి సునీత, ఎస్కే మస్తాన్ చిల్ల సంతోష్, జహంగీర్, చాంద్ పాషా, పాషా, కనుమల రాజశేఖర్, భీమయ్య, సోమిడి శ్రీనివాస్, గడమల గంగారం, మచ్చ రమేష్, విజయప్రభ, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.